ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 04 .05.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో గత నెల జరిగిన శాసన సభ ఎన్నికల ఫలితాలు ఈరోజు వెలువడుతున్నాయి.
2. అస్సాం, puducherry, పశ్చిమ బెంగాల్ లో బిజేపి ఆధిక్యంలో ఉండగా, కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని udf, తమిళనాడులో విజయ్ నేతృత్వంలోని tvk పార్టీ ముందంజలో ఉన్నాయి.
3. అయిదు రాష్ట్రాలలో ఏడు శాసనసభ నియోజకవర్గాలకు జరిగిన ఉపఎన్నికలలో కూడా ఈ రోజు ఓట్ల లెక్కింపు జరుగుతోంది.
4. ఐపిఎల్ క్రికెట్‌లో ఈరోజు ముంబై ఇండియన్స్, లక్నో సూపర్ జెయింట్స్ తలపడనున్నాయి.

**TRENDS (1200 HRS):**

ఎన్నికలు జరిగిన నాలుగు రాష్ట్రాలు, పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన ట్రెండ్స్ ఇప్పుడు అందుబాటులోకి వచ్చాయి. తాజా లెక్కల ప్రకారం, పశ్చిమ బెంగాల్‌లో బిజెపి ఆధిక్యంలో ఉండగా, తమిళనాడులో నటుడు సి. జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని కొత్త పార్టీ తమిళగ వెట్రి కళగం ముందుకు దూసుకుపోతోంది. ప్రధాన ప్రతిపక్షం AIADMK రెండో స్థానంలో ఉండగా, అధికార పార్టీ DMK మూడో స్థానానికి పడిపోయింది. పశ్చిమ బెంగాల్‌లో ట్రెండ్స్ అందుబాటులో ఉన్న 277 నియోజకవర్గాల్లో బిజెపి 180 స్థానాల్లో ప్రారంభ ఆధిక్యంలో ఉండగా, అధికార తృణమూల్ కాంగ్రెస్ 92 స్థానాల్లో ముందంజలో ఉంది.

తమిళనాడులోని మొత్తం 234 సీట్లకు గానూ ట్రెండ్స్ వెల్లడయ్యాయి. నటుడు విజయ్

నేతృత్వంలోని TVK ఘనంగా అరంగేట్రం చేస్తూ 109 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. ప్రతిపక్ష AIADMK 64 స్థానాలతో రెండో స్థానంలో ఉండగా, అధికార DMK 40 సీట్లతో మూడో స్థానంలో ఉంది. ఇక PMK 06 స్థానాల్లో, కాంగ్రెస్ 05 స్థానాల్లో ముందంజలో ఉన్నాయి. కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని UDF స్పష్టమైన ఆధిక్యాన్ని సాధించగా, అసోంలో అధికార బిజెపి భారీ ఆధిక్యంతో ముందుకు సాగుతోంది. అసోంలోని మొత్తం 126 నియోజకవర్గాల్లోనూ ట్రెండ్స్ అందుబాటులో ఉండగా, బిజెపి 80 సీట్లలో, కాంగ్రెస్ 24, AGP 09, బోడోలాండ్ పీపుల్స్ ఫ్రంట్ 10 స్థానాల్లో ముందంజలో ఉన్నాయి. కేరళలోని 140 స్థానాలకు గానూ కాంగ్రెస్ 56 నియోజకవర్గాల్లో ప్రారంభ ఆధిక్యం సాధించగా, అధికార CPM 30, దాని మిత్రపక్షం CPI 11, RSP 03 స్థానాల్లో ఉన్నాయి. కేరళ కాంగ్రెస్ 07 సీట్లలో, బిజెపి 02 సీట్లలో ఆధిక్యంలో ఉన్నాయి. పుదుచ్చేరిలోని మొత్తం 30 సీట్లకు గానూ 29 స్థానాల ట్రెండ్స్ వెలువడగా, అధికార AINRC 10 సీట్లలో, బిజెపి 04, DMK 04, AIADMK 01 స్థానంలో ముందంజలో ఉన్నాయి. కేంద్ర ఎన్నికల సంఘం తెలిపిన వివరాల ప్రకారం, పుదుచ్చేరి మినహా మిగిలిన చోట్ల ఇవి కేవలం మొదటి రెండు రౌండ్ల లెక్కింపు ఫలితాలు మాత్రమే.

NSD

**WEST BENGAL COUNTING:**

పశ్చిమ బెంగాల్‌లోని మొత్తం 294 అసెంబ్లీ స్థానాలకు గానూ ప్రస్తుతం 281 సీట్ల ట్రెండ్స్ అందుబాటులో ఉన్నాయి. వీటిలో బిజెపి 184 స్థానాల్లో ముందంజలో ఉండగా, తృణమూల్ కాంగ్రెస్ 93, సీపీఎం ఒకటి, ఇతరులు 3 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నారు. భవానీపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ.. బిజెపి అభ్యర్థి సువేందు అధికారి కంటే వెనుకంజలో ఉన్నారు. సువేందు అధికారి నందిగ్రామ్ సీటులో కూడా ముందంజలో కొనసాగుతున్నారు. అసన్సోల్ దక్షిణ సీటులో బిజెపి సిట్టింగ్ ఎమ్మెల్యే అగ్నిమిత్ర పాల్ తన సమీప ప్రత్యర్థి, టీఎంసీకి చెందిన తపస్ బెనర్జీపై ఆధిక్యంలో ఉండగా, దక్షిణ కోల్‌కతాలోని వామపక్షాల కంచుకోట అయిన జాదవ్‌పూర్‌లో బిజెపి అభ్యర్థి sarbari  ముఖర్జీ

ముందంజలో ఉన్నారు. నౌదా స్థానంలో ఆమ్ జనతా ఉన్నయన్ పార్టీ (AJUP) చీఫ్ హుమాయూన్ కబీర్ తన సమీప టీఎంసీ ప్రత్యర్థిపై ఆధిక్యంలో ఉన్నారు. బెంగాల్‌లో బిజెపి తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ప్రతిపక్ష నేత సువేందు అధికారి ధీమా వ్యక్తం చేశారు. తృణమూల్ కాంగ్రెస్ వరుసగా మూడోసారి అధికారం కోసం ఎదురుచూస్తుండగా, రెండు దశల్లో జరిగిన ఎన్నికల్లో రికార్డు స్థాయిలో 92.49 శాతం పోలింగ్ నమోదైన నేపథ్యంలో బిజెపి చారిత్రక విజయం సాధించాలని భావిస్తోంది. 23 జిల్లాల్లోని 77 కేంద్రాల్లో 293 అసెంబ్లీ స్థానాలకు గానూ కౌంటింగ్ జరుగుతోంది. మొత్తం 2,926 మంది అభ్యర్థుల భవితవ్యం ఈరోజు తేలనుంది.

NSD

**KERALAM ELECTION (1145 HRS):**

కేరళ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు 40 వేల 771 పోలింగ్ కేంద్రాల్లో కొనసాగుతోంది. ఈ ఎన్నికల బరిలో బీజేపీ నేతృత్వంలోని NDA, కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (UDF), అధికార CPI(M) నేతృత్వంలోని లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (LDF) ప్రధాన కూటములుగా ఉన్నాయి. మొత్తం 140 స్థానాలకు సంబంధించిన ట్రెండ్స్ అందుబాటులోకి వచ్చాయి. కాంగ్రెస్ 58 స్థానాల్లో ప్రారంభ ఆధిక్యాన్ని సాధించగా, దాని మిత్రపక్షం ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ 22 స్థానాల్లో ముందంజలో ఉంది. అధికార CPI(M) 28 స్థానాల్లో, దాని మిత్రపక్షం CPI 11 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నాయి. కేరళ కాంగ్రెస్ 07 సీట్లలో, బీజేపీ 03 సీట్లలో ముందంజలో ఉన్నాయి. తాజా ధోరణుల ప్రకారం, ముఖ్యమంత్రి CPIM నేత పినరయి విజయన్ 600 కంటే ఎక్కువ ఓట్ల తేడాతో వెనుకంజలో ఉన్నారు.

NSD

**ASSAM COUNTING (1150 HRS)**

అసోంలోని మొత్తం 126 అసెంబ్లీ స్థానాలకు ఓట్ల లెక్కింపు సజావుగా సాగుతోంది. అన్ని స్థానాల ట్రెండ్స్ అందుబాటులోకి రాగా, బిజెపి 80 సీట్లలో ఆధిక్యంలో ఉండగా, దాని మిత్రపక్షం ఏజీపీ (AGP) 9 స్థానాల్లో ముందంజలో ఉంది. కాంగ్రెస్ 24 సీట్లలో, బోడోలాండ్ పీపుల్స్ ఫ్రంట్ 10, ఏఐయూడీఎఫ్ (AIUDF) 2, రైజోర్ దళ్ ఒక స్థానంలో ఆధిక్యంలో ఉన్నాయి. బిజెపి అభ్యర్థి,

ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ తన సమీప ప్రత్యర్థి బిదిషా నియోగ్ (కాంగ్రెస్) పై 7 వేలకు పైగా ఓట్ల ఆధిక్యాన్ని సాధించి, వరుసగా ఆరోసారి జలుక్బారి నియోజకవర్గంలో తన పట్టు నిలుపుకునే దిశగా సాగుతున్నారు. అయితే, అసోం కాంగ్రెస్ అధ్యక్షుడు గౌరవ్ గొగోయ్ జోర్హాట్ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి హితేంద్ర నాథ్ గోస్వామి చేతిలో వెనుకంజలో ఉన్నారు. అసోం ప్రభుత్వంలోని మెజారిటీ మంత్రులు ఆధిక్యంలో కొనసాగుతున్నారు.

NSD

**PUDUCHEERY- RESULTS (3)**:

పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంతంలోని 30 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఆరు నిర్దేశిత కేంద్రాల్లో కట్టుదిట్టమైన భద్రత మధ్య కొనసాగుతోంది. మొత్తం 30 స్థానాలకు గానూ 29 నియోజకవర్గాల ట్రెండ్స్ అందుబాటులోకి వచ్చాయి. వీటిలో అధికార AINRC 10 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, బీజేపీ 04, కాంగ్రెస్ 07 స్థానాల్లో ముందంజలో ఉన్నాయి. AIADMK, DMK చెరో 04 స్థానాల్లో, స్వతంత్రులు, ఇతరులు 03 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతున్నారు.

NSD

**ELECTION-REAX:**

పశ్చిమ బెంగాల్, అసోం, పుదుచ్చేరి, తమిళనాడు,కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రారంభ ధోరణులపై బీజేపీ ప్రతినిధి షెహజాద్ పూనావాలా స్పందిస్తూ, పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ చారిత్రాత్మక విజయం దిశగా దూసుకుపోతోందని అన్నారు. ఆకాశవాణి వార్తలతో ఆయన మాట్లాడుతూ.. బెంగాల్ రాష్ట్రంలో బీజేపీ తొలిసారిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోందని ధీమా వ్యక్తం చేశారు.

NSD

**TAMIL NADU RESULTS (4):**

తమిళనాడులోని మొత్తం 75,064 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 62 కౌంటింగ్ కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు కొనసాగుతుండగా, నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (TVK) 110

స్థానాల మార్కును దాటి దూసుకుపోతోంది. రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర త్రిముఖ పోరులో మొత్తం 234 స్థానాలకు గానూ ట్రెండ్స్ అందుబాటులో ఉన్నాయి. ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ నేతృత్వంలోని అధికార ద్రవిడ మున్నేట్ర కజగం (DMK) 41 స్థానాల్లో ముందంజలో ఉండగా, ప్రతిపక్ష ఆల్ ఇండియా అన్నా ద్రవిడ మున్నేట్ర కజగం (AIADMK) 63 స్థానాల్లో, రాజకీయ అరంగేట్రం చేసిన విజయ్ పార్టీ TVK 109 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నాయి. పీఎంకే (PMK) 06 స్థానాల్లో, కాంగ్రెస్ 05, బీజేపీ 03 స్థానాల్లో ముందంజలో ఉన్నాయి.

NSD

**BYE ELECTION- 1150 HRS:**

ఐదు రాష్ట్రాల్లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు జరిగిన ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు కూడా ప్రస్తుతం కొనసాగుతోంది. ఇందులో కర్ణాటక, మహారాష్ట్రల నుండి చెరో రెండు నియోజకవర్గాలు ఉండగా.. గుజరాత్, త్రిపుర, నాగాలాండ్ నుండి ఒక్కో నియోజకవర్గం ఉన్నాయి. తాజా ధోరణుల ప్రకారం, ఐదు నియోజకవర్గాల్లో బీజేపీ ఆధిక్యంలో ఉండగా, కాంగ్రెస్ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ చెరో సీటులో ముందంజలో ఉన్నాయి.

NSD

**MORN.RAJNATH SYMPOSIUM**:

రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్ ఈరోజు ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో 'రక్షా త్రివేణి సంగమం - వేర్ టెక్నాలజీ, ఇండస్ట్రీ అండ్ సోల్జరింగ్ కన్వర్జ్' అనే ఇతివృత్తంతో ఏర్పాటు చేసిన నార్త్ టెక్ సింపోజియంను ప్రారంభించనున్నారు. కార్యాచరణ సవాళ్లను అధిగమించడానికి అత్యాధునిక స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రదర్శించడానికి సమన్వయం చేయడానికి ఈ సింపోజియం ఒక వేదికగా ఉపయోగపడుతుందని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

**REV. IMD-WEATHER**:

భారత వాతావరణ శాఖ (IMD) ఈరోజు ఉత్తర భారతదేశంలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, బలమైన గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరిస్తూ

'ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది.

NSD

**IPL:**

ఐపిఎల్ క్రికెట్‌లో, నిన్న రాత్రి అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో +పంజాబ్ కింగ్స్‌పై గుజరాత్ టైటాన్స్ నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఈరోజు ముంబై ఇండియన్స్, లక్నో సూపర్ జెయింట్స్ తలపడనున్నాయి. ఈ మ్యాచ్ ఈ సాయంత్రం 7:30 గంటలకు ప్రారంభమవుతుంది.

NSD

**RESULTS:**

Trends are now available for all four states and Puducherry Union territory which went to the polls. As per latest counting, BJP has taken a surprise lead in West Bengal while, in Tamil Nadu new entrant Tamilaga Vettri Kazhagam (TVK) led by actor C. Joseph Vijay has surged ahead while opposition AIADMK is leading in second position and the state's ruling DMK is trailing in  third position. In West Bengal BJP has taken in early lead in 180 seats out of the 277 constituencies for which trends are available. Ruling Trinamool Congress is leading in 92 seats. In Tamil Nadu trends are available for all 234 seats; New entrant Tamilaga Vettri Kazhagam (TVK) led by actor C. Joseph Vijay has made a grand debut, leading in 109 seats. Opposition AIADMK is in second position with leads in 64 constituencies. Ruling DMK is trailing at third position with leads in 40 seats. PMK is leading in 06 seats while, Congress is ahead in 05 seats. In Keralam, Congress led UDF has secured a comfortable lead while, the ruling BJP has secured a big lead in Assam. In Assam, BJP is leading in 80 seats out of all the 126 constituencies for which trends are available. Congress is leading in 24 seats, AGP is leading in 09 seats, and Bodoland People's Front in 10 seats. In Keralam trends are available for all 140 seats. Congress has taken early lead in 56 constituencies, State's ruling CPM is ahead in 30 seats, and its ally CPI 11 seats , RSP 03. Kerala Congress is leading in 07, BJP in 02 seats. In Puducherry trends are available for 29 of total 30 seats. Ruling AINRC is leading in 10 seats while BJP is leading in 04 AIADMK is leading in 01 seat, DMK is leading in 04 seats. As per Election Commission, barring Puducherry these trends are for just a couple of rounds of the total rounds of counting.

**WEST BENGAL COUNTING (1153 HRS):**
In West Bengal, Trends are available for 281 seats. BJP is leading in 184, Trinamool Congress is ahead in 93, CPM in one and others 3. TMC leader and Chief Minister Mamata Banerjee trailing behind BJP's Suvendu Adhikari in Bhabanipur assembly seat. BJP candidate Suvendu Adhikari is also leading in Nandigram seat. Sitting BJP MLA Agnimitra Paul is leading in Asansol Dakshin seat over her nearest rival Tapas Banerjee of TMC. BJP candidate Sarbari Mukherjee is leading over her nearest rival of TMC in the erstwhile Left bastion of Jadavpur in south Kolkata. BJP candidate and Leader of Opposition Suvendu Adhikari asserted that the BJP will form the next government in West Bengal. While TMC eyes third term, BJP seeks historic win after record turnout of 92.49 percent in a two-phase polling. Counting is being held for 293 of 294 assembly segments in 77 centres across 23 districts, under a multi-layered security cordon. The fate of 2,926 candidates will be decided today.

**KERALAM ELECTION (1145 HRS):**
Counting of votes for the Legislative Assembly elections in Keralam is underway at 40 thousand 771 polling stations. The BJP led NDA, Congress led United Democratic Front (UDF) and the ruling CPI(M) led Left Democratic Front (LDF) are the main alliances in the fray. Trends are available for all 140 seats. Congress has secured an early lead in 58 seats and its ally Indian Union Muslim League is leading in 22 seats. Ruling CPI(M) is ahead in 28, while its ally CPI in 11 seats. Kerala Congress is ahead in 07 seats, BJP is leading in 03 seat. Latest trends indicate Chief Minister and CPIM leader Pinarayi Vijayan is trailing by more than 600 votes.

**ASSAM COUNTING (1150 HRS)**
In Assam, counting of votes is progressing smoothly for all 126 assembly seats. Trends are available for all 126. BJP is leading in 80 seats, while its ally AGP in ahead in 9, Congress in 24 seats, Bodoland People's Front 10, AIUDF 2, and Raijor Dal in one. BJP candidate and Chief Minister Himanta Biswa Sarma has established a lead of over 7 thousand votes over his nearest Congress rival Bidisha Neog to retain the Jalukbari constituency for the sixth consecutive term. Assam Congress President Gaurav Gogoi is trailing behind the BJP candidate Hitendra Nath Goswami in Jorhat. Most of the ministers in the outgoing BJP-led Assam government are leading.

**PUDUCHEERY- RESULTS (3)**
The counting of votes for the Puducherry Legislative Assembly election, that encompasses 30 Assembly constituencies is underway at six designated centres in the union territory under strict security. Out of a total of 30 seats, trends are available for 29 constituencies. Ruling AINRC is leading at 10, BJP leading in 04

while congress ahead on 07 seats . AIADMK and DMK are leading in 04 each, Independent and Others and 03 seats.

**ELECTION-REAX:**
As per the early trends of Assembly elections in West Bengal, Assam, Puducherry, Tamil Nadu, and Keralam, BJP Spokesperson Shehzad Poonawalla has said that the BJP is heading towards a historic win in West Bengal. Talking to Akashvani News, he said, BJP is going to form the government in the State for the first time. BYTE-SHEHZAD POONAWALLA

**TAMIL NADU RESULTS (4):**
The actor turn politician Vijay's led Tamilaga Vetri Kazhagam (TVK) has crossed 100 mark by leading on 110 seat as the counting of votes in Tamil Nadu is under way, at all 75,064 polling stations, at 62 designated counting centres across the State. In an intense three-cornered battle in the State, trends are available for 234 seats. Ruling Dravida Munnetra Kazhagam (DMK) lead by Chief Minister MK Stalin is leading on 41 seats, while its rival All India Anna Dravida Munnetra Kazhagam (AIADMK) is leading at 63 seats and the new entrant Tamilaga Vettri Kazhagam (TVK) led by actor C. Joseph Vijay is leading at 109 seats. PMK is leading on 06 seats, Indian National Congress (INC) is ahead on 05 seats, BJP has taken a lead on 03 seat.

**BYE ELECTION- 1150 HRS:**
Counting of votes for the Bye Elections in seven Assembly Constituencies across five States is also underway. These include two constituencies each in Karnataka and Maharashtra, and one each in Gujarat, Tripura and Nagaland. As per the latest trends, BJP is leading in five constituencies, while Congress and Nationalist Congress Party (NCP) are leading in one seat each.